

# అన్నదాతలపై కేంద్రం చిన్నచూపు

**■ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ సర్కారు కార్పొరేట్ సంస్థల రుణాలు మాఫీ చేస్తోంది.. కానీ దేశానికి అన్నం పెట్టే రైతులపై మాత్రం చిన్నచూపు చూస్తోందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. శుక్రవారం రఘునాథపల్లిలోని ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో రూ.1.60 కోట్ల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, రూ.5.28 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. వాటి వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు పడుతూనే ఏడు నెలల్లోనే ఏకకాలంలో రుణమాఫీ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, తహసీల్దార్ యుగేందర్, ఏసీపీ భీంశర్మ, జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ యాదవ్, ఎస్సై నరేశ్, జడ్పీటీసీ మాజీ సభ్యులు మారుజోడు రాంబాబు, బొల్లం మణికంఠ, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కానిస్టేబుళ్ల బదిలీ

**వరంగల్ క్రైమ్, మన చౌరాస్తా :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్ల లో విధులు గత ఐదు సంవత్సరాలు విధులు నిర్వహిస్తున్న 113 మంది కానిస్టేబుళ్లకు కౌన్సిలింగ్ పద్ధతిలో బదిలీలు నిర్వహించారు. కానిస్టేబుళ్లు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎంపిక చేసుకున్న పోలీస్ స్టేషన్ల కు బదిలి చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు.

WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



# ఆగస్టు 15లోగా కళాక్షేత్రం పనులు పూర్తికావాలి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్**

**హనుమకొండ, మన చౌరాస్తా :** కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను ఆగస్టు 15 కల్లా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని నిర్మాణంలో ఉన్న కాళోజి కళా క్షేత్రం పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు కొనసాగుతుండగా ఆయా పనులను గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, ఆగస్టు 15 నాటికి అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నిబంధనల మేరకు నిర్మాణ పనులు ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కాళోజీ కళా క్షేత్రంలోని ఏయే నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయో వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పిఓ అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జంగా రాఘవరెడ్డిని కలిసిన దేవరుప్పుల లీడర్లు

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** తెలంగాణ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులయిన జంగా రాఘవ రెడ్డిని వారి నివాసంలో ఉస్మానియా జేఏసీ నేత ఇప్ప పృథ్వీ రెడ్డి, దేవరుప్పుల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తాళ్ళపెల్లి వేణు కలిశారు. చైర్మన్ గా నియామకం అయినందున ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం ద్వారా రైతు పక్షపాత ప్రభుత్వం అని నిరూపించుకున్నదని, త్వరలోనే మరిన్ని పథకాలు అమలు అవుతాయని, మరో 20 ఏండ్ల వరకు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని అన్నారు. జంగాను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు కొంగరి రాములు, జోగు నర్సయ్య, బత్తిని భాస్కర్, రాపాక లక్ష్మణ్ ఉన్నారు.

